# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 15 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 317 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షి



హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్ను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె రాహుల్ గాంధీ టీమ్ కీలకంగా ఉన్నారు. కొంతకాలంగా మున్షీ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తున్నట్లు సమాచారం.




సీమాంతర ఉగ్రవాదానికి...
## పాక్ ఆశ్రయం ఇవ్వొద్దు

పాక్ హక్కులకు భంగం కలిగేలా ఒప్పందం

ట్రంప్, మోడీ ప్రకటనపై పాక్ అభ్యంతరం

2



ప్రపంచ శక్తిగా..
## భారత్-అమెరికా ఎదుగుతుంది

మిస్టర్ ప్రైమినిస్టర్ యు ఆర్ గ్రేట్ అన్న ట్రంప్

- అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం
- ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు
- అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు
- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ

వాషింగ్టన్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ..మిగతా 2లో

## సుంకాలపై తగ్గేదే లే

భారత్ చర్యలకు ప్రతి చర్యలు ఉంటాయి

మీరు తగ్గిస్తే, ఆ మేరకు మేము తగ్గుతాం

ప్రధాని మోడీతో భేటీలో తేల్చి చెప్పిన ట్రంప్

2

# మోడీ పుట్టుకతోనే... అగ్రవర్ణం

## ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బిసి

- పూర్తి ఆధారాలతోనే మోడీ గురించి చెబుతున్నాను
- ఆయన సీఎం అయ్యాక తన కులాన్ని బీసీల్లో కలిపారు
- కులగణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- దేశవ్యాప్తంగా కుల గణనను తప్పించు కునేందుకే బీజేపీ విమర్శలు
- కుల గణనలో తప్పులుంటే చెప్పండి సరిదిద్దుతాం
- గాంధీభవన్‌లో రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్ ఫిబ్రవరి14(నిఘా న్యూస్): ప్రధాని మోడీ బీసీ కాదని. ఆయన లీగల్లీ కన్‌వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగా నికి సిద్ధపడే, కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని ..మిగతా 2లో



ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా ఫర్వాలేదు, బీసీలకు న్యాయం చేసి తీరుతాను

కుల గణనలో పాల్గొనకపోతే కెసిఆర్, కేటీఆర్‌ను సామాజికంగా బహిష్కరించాలి



ఉద్యమ చరిత్రను...
## వక్రీకరించిన కేసీఆర్

2

ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా.. ఒక్కరే చేసినట్లు ప్రచారం

సమగ్ర తెలంగాణ ఉద్యమ చరిత్ర రావాలి

దేవేందర్‌గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్

గల్లీ నుండి పోరాడితేనే...
## ఢిల్లీ వరకు అవకాశం

కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

చంద్రబాబు, కేసీఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే మొదలు

కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి

యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యత స్వీకరణలో సీఎం రేవంత్

2



ప్రభుత్వ ఖర్చులకు...
## జవాబుదారీతనం కనిపించాలి

త్వరలో బీసీలకు రక్షణ చట్టం

బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం

బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి 14(నిఘా న్యూస్): బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని ..మిగతా 2లో

స్వచ్ఛ్ ఆంధ్ర అమలుపై...
## జిల్లాలకు ర్యాంకులు

మొదటి స్థానంలో ఎన్టీఆర్, చివరి స్థానంలో అల్లూరి జిల్లా

స్వచ్ఛాంధ్రపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



అమరావతి ఫిబ్రవరి14(నిఘా న్యూస్): స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా,ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటక రంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా ..మిగతా 2లో



రుణాలు చెల్లించకుంటే...
## రైతుల తలుపులు ఎత్తుకెళ్తారా?


నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):: తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన ..మిగతా 2లో

## యువతిపై యాసిడ్ దాడి

మెరుగైన వైద్యం అదించాలని సిఎం ఆదేశం

లాంటి ఘటనలు సహించబోమన్న మంత్రులు



తిరుపతి ఫిబ్రవరి 14(నిఘా న్యూస్): అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు. ఘటన వివరాలు తెలుసుకుని తగిన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి వారిపట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంప్లలె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ..మిగతా 2లో



ఎమ్మెల్సీ ఎన్నికలను
## గాంధీభవన్ నిర్వహిస్తుందా?

కాంగ్రెస్ గెలుపు కోసం సహకరిస్తున్న అధికారులు

2

ఉట్కూరు నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా ఎలా మార్చారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపణలు

## కేంద్ర నిధులపై కెసిఆర్ రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధం

అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

పదేళ్ల బీఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్న కిషన్ రెడ్డి




సంగారెడ్డి ఫిబ్రవరి 14(నిఘా న్యూస్): తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే ..మిగతా 2లో

# ప్రపంచ శక్తిగా భారత్-అమెరికా ఎదుగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఇరు దేశాల వాణిజ్య సంబంధాల ను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ



దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ, ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే, ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు. భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్ ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

## మోడీ పుట్టుకతోనే అగ్రవర్ణం

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్తుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి, ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందన్నారు. కులగణన సర్వేను రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణ శిక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చేయాలని బహిష్కరణ కోసం వీరి సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోదీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతుందన్నారు.

## ఉద్యమ చరిత్రను... వక్రీకరించిన కేసీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నా ఒక కుటుంబమే పాల్గొన్నట్లు వక్రీకరించారు. దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే అనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీదిన రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. టీఎస్‌ను టీజీగా మార్చాలని ఉద్యమకారులందరూ కోరుకున్నారని దేవేందర్ గౌడ్ గుర్తుచేశారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు గుండెల మీదిన రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు రేవంత్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

## గల్లీ నుండి పోరాడితేనే... ఢిల్లీ వరకు అవకాశం

హైదరాబాద్ ఫిబ్రవరి14 (నిఘా న్యూస్): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వీరీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు అని సీఎం అన్నారు.

## రుణాలు చెల్లించకుంటే... రైతుల తలుపులు ఎత్తుకెళ్తారా?

మొదటి పేజీ తరువాయి...

వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత, అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడు లకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులపై కేసీఆర్ రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే, పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు.

## ప్రభుత్వ ఖర్చులకు... జవాబుదారీతనం కనిపించాలి

మొదటి పేజీ తరువాయి...

660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జీలకు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలి. వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర అమలుపై... జిల్లాలకు ర్యాంకులు

మొదటి పేజీ తరువాయి...

పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశిరచే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు. బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో., ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు.

## సీమాంతర ఉగ్రవాదానికి... పాక్ ఆశ్రయం ఇవ్వొద్దు

ఇస్లామాబాద్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్,మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహపూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ' తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి ' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పట్టించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్సీ ఎన్నికలను గాంధీభవన్ నిర్వహిస్తుందా..?

కరీంనగర్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): కరీంనగర్ జిల్లా తారక్ హెటల్ లో నేడు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.స్క్రూటినీ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వుట్కూరి నరేందర్ రెడ్డిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి తర్వాత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా పేరును మార్చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా మార్పులు చేశారని అన్నారు. అల్ఫోర్స్ అనేది ఒక సైంటిస్ట్ కి సంబంధించిన పేరు అని ఎన్నికల క్రమ సంఖ్యలో ఎలా పరిగణించారని ప్రశ్నించారు. స్కూటినీ జరిపిన తర్వాత జిల్లా కలెక్టర్ నరేందర్ రెడ్డి పేరును ఎలా మార్చారని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు. మేము ముందు నుండే మీడియా సాక్షిగా చెప్తూనే ఉన్నాం మాపై కుట్రలు చేస్తున్నారని, నా పేరు క్రమ సంఖ్యలో కిందికి తీసుకు వెళ్లాలని ఉద్దేశంతోనే చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని పార్టీలతో కలిపి మొత్తం ఎమ్మెల్సీ ఎన్నికల బీఫామ్ లు పది మాత్రమే వచ్చాయి , కానీ రాత్రికి రాత్రి 11వ బి ఫామ్ శ్రీకాంత్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇచ్చారు. ఇండిపెండెంట్గా డిక్లేర్ చేసిన అభ్యర్థికి బి ఫాం ఎలా వచ్చిందో చెప్పాలని అన్నారు. నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. సెక్షన్ 15 ప్రకారం పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు మార్చుకోవాలనుకుంటే ఫామ్ నంబర్ 4 సమర్పించక ముందే మార్చుకోవాలి. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే క్లారిఫికేషన్ తప్పులని చెప్తున్నారని అన్నారు. గాంధి భవన్ ఎన్నికల లేక భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికలా అంటూ మండిపడ్డారు. రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్ కు దరఖాస్తులు సమర్పించిన సర్దార్ రవీందర్ సింగ్ .దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి,పెండ్యాల మహేష్, కెంసరం తిరుపతి, రామ్ యాదవ్, జక్కం నర్సయ్య, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై యాసిడ్ దాడి

మొదటి పేజీ తరువాయి...

చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.అలాగే యాసిడ్ దాడి ఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. యాసిడ్ బాధితురాలి తండ్రి జనార్దన్‌కు మంత్రి లోకేష్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. 'చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం. అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను' అని మంత్రి భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి మండుపల్లి రాంప్రసాద్‌తో కూడా లోకేష్ మాట్లాడారు. గౌతమి కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి రాంప్రసాద్‌కు మంత్రి లోకేష్ సూచనలు చేశారు. యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంపల్లెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు.

# సుంకాలపై తగ్గేదే లే...

వాషింగ్టన్ ఫిబ్రవరి 14(నిఘా న్యూస్):: సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా, పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ, భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే అలానే ప్రతిస్పందించే దేశం.అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే, మాపై తక్కువ పన్నులు విధిస్తే,మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే, మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే, మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే, అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ ఫైల్ పై సంతకం చేశారు.

## నటుడు బాలకృష్ణను కలిసిన ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హిందూ పురం ఎమ్మెల్యే సినీ నటుడు బాలకృష్ణని కలిశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసి ఆహ్వానం అందజేశారు.

## ఛత్రపతి జయంతి వేడుకల గోడ పత్రిక ఆవిష్కరణ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): ఈ నెల 19 వ తేదీ శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలకు సంబంధించి స్థానిక శిశు మందిర్ పాఠశాలలో జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో విశ్వా హిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ పాల్గొని కార్యక్రమానికి మార్గనిర్దేశం చేశారు. అనంతరం విశ్వా హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ప్రఖండ నాయకులు, కార్యకర్తలు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి భరణి కృష్ణ ప్రఖండ సంయోజక్ శశాంక్ కుమార్, కార్యకర్తలు సతీష్, సురేష్, సుబ్రహ్మణ్యం,హేమంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దుర్గ లత



శంషాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత వెల్లడించారు. టీ.బి.అలర్ట్ ఇండియా ప్రాజెక్టు ప్రతినిధి విజయ్ కుమార్ తో పాటు విద్యార్థులు శంషాబాద్ సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత వారికి అవగాహన కల్పిస్తూ క్షయ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా క్షయ వ్యాధి నిర్మూలనకు పాటించవలసిన ఆరోగ్య సూత్రాలను వివరించారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

## గుడివారిపల్లిలో వ్యాధులపై వైద్య సిబ్బంది సర్వే



చంద్రగిరి. ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీ గుడివారిపల్లి గ్రామంలో అంటువ్యాధి కాని వ్యాధులపై వైద్య సిబ్బంది సర్వే శుక్రవారం నిర్వహించారు. సర్వే కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.పుష్ప, ఆశా వర్కర్ సౌందర్య,గాదంకి మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి విచ్చేసి సర్వేలో పాల్గొన్నారు.నాన్–కమ్యూనికబుల్ డిసీజ్ వ్యాధులు ప్రకృతిలో అంటువ్యాధి కావు.అందువల్ల అవి అంటు వ్యాధుల వలె వ్యాపించవు.చాలా ఎన్.సి.డిలు దీర్ఘకాలికమైనవి ఎక్కువ కాలం ఉంటాయి.నివారణకు సర్వే చేసి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నుగారిపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారం



చంద్రగిరి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం చెన్నుగారి పల్లి పంచాయతీలోని బీసీ కాలనీ, హరిజనవాడలో గత ముప్పై సంవత్సరాలుగా పరిష్కరంకాని ఎలక్ట్రికల్ సమస్యలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధరెడ్డి గత వారంలో జరిగిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.గత ముప్పై సంవత్సరాల సమస్యని కేవలం మూడు రోజుల్లోనే పరిష్కరించి, దీనికి సహకరించిన ఎలక్ట్రికల్ ఏఈ,లైన్ మన్,అసిస్టెంట్ లైన్ మన్, హెల్పర్స్ కి,ఈ సమస్యకోసం దగ్గరుండి ఎలక్ట్రికల్ డిపార్టు మెంటుకి సహకరించిన కూటమి నాయకులు గిరిప్రసాద్, ఆంజి, ఓంకార్ తదితరులు సహకరించారు.

# మార్చి 4న.. వీధి వ్యాపారుల జిల్లా మహాసభలు

### ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మణి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): వీధి వ్యాపారుల సంఘం జిల్లా రెండవ మహాసభలు మార్చి 4,5 తేదీలలో జరుగు మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ వ్యాపారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వీధి వ్యాపారుల సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను నారధ పుష్కరని, వై.యస్.ఆర్ సర్కిల్ నందు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీధి వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఫుట్ పాత్ ల మీద, వీధుల్లో, తోపుడు బండ్ల మీద, వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకొని దాదాపు మూడు వేల మందికి పైగా వీధి వ్యాపారులు స్వయం శక్తితో తమ కష్టాన్ని నమ్ముకుని ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను విక్రయిస్తూ చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. వీధి వ్యాపారులు గౌరవంగా బ్రతకడానికి, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అసంఘటితంగా ఉన్న వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు వ్యాపార లైసెన్స్ లు అందించడంతో పాటు వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రభుత్వానికి ఆజ్ఞాపించినప్పటికీ, ప్రభుత్వం, అధికారులు వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలో వీధి వ్యాపారులు ఎన్నో అడ్డంకులు, ఎన్నో సమస్యలు, మరెన్నో అవమానాలు ఎదుర్కొంటున్న వీధి వ్యాపారస్తులకు జరిగే దోపిడీని నివారించి, ఆర్థికంగా, స్థిరంగా వ్యాపారాలు చేసుకోవడానికి, వారికి రక్షణగా ఏర్పడిన క్రమబద్ధీకరణ చట్టం అమలు కోసం మార్చి 4,5 తేదీలలో తిరుపతిలో జరిగే మహాసభలలో వీధి వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గోపి, ప్రజానాట్యమండలి నాయకురాలు చారుశీల, వీధి వ్యాపారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మురళి,జనార్ధన్,రజిని,లతీఫ్,రమేష్,కన్నయ్య, మెహన్ బాబు, లావణ్య, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# మిలిటరీ కాలనీలో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు




ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): భవ సాగరాన్ని దాటించేది భగవంతుడి నామమేనని, భగవంతుడు భగవన్నామం వేరు కాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం, మిలిటరీ కాలనీలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై గీతా ప్రచారకులు యం.నాగరాజు స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, కమిటీ సభ్యులు బోడ గోవిందు, యు.టి. వి. రామన్న, ఆలయ అర్చకులు జి.పి. గోపాల్ స్వామి, భజన మండలి అధ్యక్షులు గోరంట్ల పాండు, హార్మోనిష్టు రామాంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఆర్.సత్యనారాయణ రెడ్డి, జిల్లా గోరక్షా సంయోజక్ శ్రీరాములు యాదవ్, సత్సంగ ప్రముఖ్ దమాం జగదీశ్, మహిళా ప్రముఖ్ తులశమ్మ, ధర్మ రక్షక్ వి.మహేశ్, గురురాజు, యం.నాగరాజు, బోడ అన్నపూర్ణమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి, శారద, గీతా, ఉషారాణి, కె.శేఖర్, తిరుమలమ్మ, లక్ష్మీతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓయూ పరిసరాల్లోని ఫుట్ పాత్ లు కబ్జా

### ఫుట్ పాత్ పై కొనసాగుతున్న టిఫిన్, ఫాస్ట్ ఫుడ్, జ్యూస్ సెంటర్లు




అంబర్ పేట, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ చౌరస్తా (ట్రాఫిక్ సిగ్నల్) పరిసరాల్లోని ఫుట్ పాత్ లు పూర్తిగా కబ్జాకు గురై అక్కడ అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్న జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. సిగ్నల్ పరిసరాల్లో పాదచారుల కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లు ప్రస్తుతం పూర్తిగా కబ్జాకు గురై అక్కడ టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, జ్యూస్ బండ్లు,చాయ్ దుకాణాలు కొనసాగుతున్నాయి. దీంతో వాహనాలు, పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే చౌరస్తా పరిసరాల్లోనే ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఉండడం నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ఫుట్ పాత్ అక్రమణాలపై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అధికారులకు, నల్లకుంట, అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫుట్ పాత్ వ్యాపారుల నుండి జిహెచ్ఎంసి, ట్రాఫిక్ సిబ్బందికి ప్రతి నెల మామూళ్లు అందుతుండడంతో వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. అప్పుడప్పుడు అక్కడ ప్రత్యక్షమవుతున్న జిహెచ్ఎంసి, ట్రాఫిక్ సిబ్బంది ఒక్కో దుకాణానికి వంద రూపాయలు జరిమానా విధిస్తూ, ఫుట్ పాత్ ఆక్రమణలను మాత్రం పట్టించుకోవడంలేదని వారన్నారు.

# పెన్షన్ సమయానికి అందుతుంది

### ఎమ్మెల్యేను ఆశీర్వదించిన వృద్ధులు



పెబ్బేరు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని ఓ అవ్వ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. తమ నాయకుడు ప్రజా నాయకుడని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పర్యటించారు. ఈ క్రమంలో రంగాపురం గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే వద్దకు రాగా ఎమ్మెల్యే ఆమెను ఆప్యాయంగా అవ్వా బాగున్నావా' అని పలకరించారు. ఈ క్రమంలోనే సదరు అవ్వ ఎమ్మెల్యేను ఆలింగనం చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం నుండి పింఛను వస్తుందా అని ఎమ్మెల్యే అడగ్గా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతినెల పింఛన్ అందుతుందని కాంగ్రెస్ సర్కారు వృద్ధులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాకే తమకు తాగునీటి కష్టాలు తీరాయని, ప్రతి నెల సమయానికి పెన్షన్ అందుతుందని అవ్వ చెప్పింది.కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీనిచ్చారు. అందరి క్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. సదరు వృద్ధురాలి యోగక్షేమాలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే తనతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల వృద్ధ మహిళ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసింది.

# విద్యార్థులపై ప్రైవేటు స్కూళ్ల అరాచకాలను ఆపాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ హెచ్చరిక



నారాయణఖేడ్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలు విద్యార్థులపై అరాచకలను ఆపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థులను మానసికంగా ఒత్తిడిని గురి చేస్తున్నారు. ఫీజుల విషయంలో ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి కానీ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లకు మానసికంగా ఒత్తిడిని పెంచుతున్నారు. ఫీజులు కట్టకపోతే ఎండలో నిలబెడుతూ స్కూల్ నుంచి బయటకు పంపిస్తున్నారు. ఇలా జరిగితే ఏ ఎస్ ఎఫ్ గా మేము స్కూల్ పై ప్రత్యేక దాడులకు వెనుకాడబోమని ఆయన మండిపడ్డారు. లేదు అంటే స్కూల్ యాజమాన్యం అడ్మిషన్ కి ముందే మీ పిల్లల్ని ఫీజ్ కట్టకపోతే బయట కూర్చోబెడతాం, ఎగ్జామ్ రాయనీయం మానసికంగా ఒత్తిడి చేస్తాం అని ముందే వాళ్ల పేరెంట్స్ కు తెలియజేయాలి అడ్మిషన్ అప్పుడు రకరకాల మాటలు చెబుతూ కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తామని ఎన్నో మాయ మాటలు చెబుతూ అడ్మిషన్ తీసుకుంటారు, తర్వాత టార్చర్ పెడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ అఖిల్ ప్రవీణ్ వరుణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

### వ్యవసాయ అధికారుల డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారుల డైరీనీ జిల్లా కలెక్టర్ స్మితా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్షాలోమ్ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులను అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, విజయవంతం చేసినందుకు గాను వారిని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అభినందనలు తెలిపారు. శాఖ పరంగా ఏ విధమైన సహకారాన్ని అయిన అందించడానికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నగేష్, హైమవతి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో కొత్తగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల పై కార్పొరేటర్ సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ నాయకులు గోల్డ్ శ్రీను, స్థానిక బస్తీ ప్రజలు వెంకటేష్, వినయ్ రాజేష్, శ్రీను, వేణు తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):*

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం కాప్రా మండల పరిధిలోని 38 మంది లబ్ధిదారులకు( 38 లక్షల రూపాయలు) కాప్రా ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత, కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ లో జ్యువలరీ షో



హబ్సిగూడ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): అంతర్జాతీయ ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ హబ్సిగూడ షోరూములో 'లైట్ వెయిట్ జ్యువలరీ షో'ను ఆవిష్కరించింది. అత్యంత శ్రద్ధతో సున్నితంగా డిజైన్ చేయబడిన తేలికపాటి వజ్రాభరణాలు, ఈ ప్రత్యేక ప్రదర్శనలో 14 ఫిబ్రవరి నుండి 23 ఫిబ్రవరి వరకు ప్రదర్శించబడతాయి.ఆధునిక సమకాలీన పరిస్థితుల సారాంశాన్ని సంగ్రహించి, అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడిన సున్నితమైన, క్లిష్టమైన డిజైన్లతో తయారు చేసిన ఆభరణాలను ప్రదర్శిస్తుంది 'లైట్ వెయిట్ జ్యువలరీ షో. సొగసైన గొలుసులు, అందమైన గాజుల నుండి సున్నితమైన ఉంగరాల వరకు లభించే సేకరణలు, తక్కువ అలంకరణతో కాంతివంతంగా ప్రకాశవంతంగా ఉండానికి ఇష్టపడే వారి కోసం, ప్రతి సందర్భానికి సరిపోయే ఎంపికలు లభిస్తాయి.

# కూటమి అభివృద్ధి చూసి ఓటు వేయండి

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**బిక్కవోలు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా రంగాపురం ఎంపీపీ స్కూల్ (మెయిన్)లో రంగాపురం ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఏడు నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర%శీ%కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీయే నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీయే నాయకులు, రంగాపురం గ్రామ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని విశాఖ కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం.హరేంద్ర ప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజీవయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బిహెచ్ భవాని శంకర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి డి. రామారావు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తల శిక్షణ తరగతులు ప్రారంభం



**పామర్రు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ మండలంలోని 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ఈనెల 13 నుండి 15 తారీకు వరకు మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులు ప్రారంభమైనాయి. బాబా శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతులు సూపర్వైజర్స్ ఏనుగు పుణ్యవతి, అబ్దుల్ సలీమున్నీసా, ఏ.ఎస్.కళ్యాణి. నిర్వహించారు. సున్నా నుంచి ఆరుసంవత్సరాల లోపు పిల్లలలో ఈసిసిఈ ప్రోత్సహిచటం, అంగన్వాడీ కార్యకర్తలు ప్రీ స్కూల్ కార్యక్రమాలను నిర్వహించి పిల్లలలో నైపుణ్యాన్ని పెంపుదల చేయడం తదితర అంశాలపై అవగాహన కలిగించారు. అలాగే కార్యకర్తలు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ను సక్రమ వినియోగంపై శిక్షణా తరగతులను నిర్వహించారు.

# కుంభమేళా మృతుల కుటుంబాలను ఓదార్చిన ఈటల



**నాచారం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** నాచారం నుండి కుంభ మేళాకు వెళ్లి తిరుగు రహదారి ప్రమాదానికి గుర్రై ప్రయాణంలో మరణించిన కుటుంబ సభ్యులను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పరామర్శించారు. వారిని ఓదార్చి మనోధైర్యాన్ని అందించారు. తీర్థయాత్రలకు వెళ్లి మృతి చెందడం బాధాకరమన్నారు. బాధితుల కుటుంబాలకు అందరికీ అండగా ఉంటామని జరిగిన సంఘటన తెలిసిన వెంటనే ఎయిర్పోర్ట్ నుంచి నేరుగా నాచారం బాధితుల దగ్గరికి విచ్చేసామన్నారు. ప్రమాదశాత్తు జరిగిన యాక్సిడెంట్ ఏడుగురు చనిపోవడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఏనుగుల సుదర్శన్ రెడ్డి,వై. సత్యనారాయణ, మర్రి మోహన్ రెడ్డి, రవి నాయక్, మల్లెల నరసింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి,అనిత పద్మారెడ్డి,ప్రకాష్, నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, గోపాల్ గౌడ్, అభిషేక్ గౌడ్, కొరపాక అంజి, రాఘవేంద్ర రెడ్డి, రవికాంత్, ఉదయ్, అమర్, వరలక్ష్మి, బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# మహంకాళి ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం



**ఉప్పల్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ మహంకాళి ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తలుగా మాశెట్టి రాఘవేంద్ర కుమార్, మీనంపల్లి అండాలు, గుమ్మడెల్లి కృష్ణ, అలుగుల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప్పల్ లో ప్రతిష్టాత్మకమైన మహంకాళి ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ఇటీవలనే వచ్చింది. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ వీరేశం ఇన్స్పెక్టర్ ప్రణీత్, కందికంటి అశోక్ గౌడ్,సల్ల రాజి రెడ్డి, బాకారం లక్ష్మణ్, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, బిక్కుమల్ల అంజయ్య గుప్తా, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బిక్కుమల్ల రమేష్ గుప్తా, విపిన్ అగర్వాల్, ఈగ శంకర్ ముదిరాజ్, ఈగ ఆంజనేయులు, పాశికంటి నాగరాజ్, లింగంపల్లి రామకృష్ణ, శామీర్పేట్ రాకేష్ రెడ్డి, మీనంపల్లి శ్రీశైలం, తెల్కల రవీందర్ రెడ్డి, పూజల ప్రభాకర్, భూసం రఘునాథ్ రెడ్డి, ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, వర్కాల మదన్ గౌడ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, మీనాంపల్లి చందర్ గౌడ్, మీనాంపల్లి కృష్ణ గౌడ్, గుమిడెలి నర్సింహా, సోమ్ బాలమణి, భాస్కర్ రెడ్డి, తుమ్మల రాజేందర్ రెడ్డి, గుమిడెలి భాస్కర్, గుమిడెలి మల్లేష్, గుమిడెలి బులెట్ కృష్ణ, గుమిడెలి అశోక్, గుమిడెలి సురేష్, గుమిడెలి జాంగా రామ్ గుమిడెలి పురుషోత్తమ్, పస్తం శ్రీరాములు, తూర్పాటి జంగయ్య, పస్తం శ్రవణ్ గుమిడెలి బాలరాజ్, పొట్లూరి నర్సింహా, గుమిడెలి కిషోర్, ఉప్పల్ మహంకాళి బస్తి వాసులు, ఉప్పల్ కుమ్మరి సంఘం నాయకులు, ఉప్పల్ గౌడ సంఘం నాయకులు, ఉప్పల్ వైశ్య సంఘం నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిని డబ్బుల కోసం వేధిస్తున్న కాంట్రాక్టర్లు

- ప్రధానోపాధ్యాయురాలికి అండగా పిఆర్టియు
- పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి



**తాండూరు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని ఏక్మాయి గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయకుండానే రూపాయలు చెల్లించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి పై గత వారం రోజుల నుండి గుత్తేదార్లు ఒత్తిడి చేస్తుండడంతో బషీరాబాద్ మండల పిఆర్టియు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నరసింహా రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న టీఆర్టీయు ఉపాధ్యాయుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి బషీరాబాద్ మండల ఉపాధ్యాయులతో కలిసి ప్రాథమిక పాఠశాలకు సందర్శించారు. భయపడవలసిన అవసరం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుప్రియకు పిఆర్టియు సంఘం తరపున అండగా మేమున్నామని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల గౌరవ అధ్యక్షులు రవికాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు స్పోర్ట్స్ కిట్లు అందజేత



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** బాలికలకు విద్య తోపాటు క్రీడలలో లోను ప్రోత్సహించే లక్ష్యంతో నాంది ఫౌండేషన్ లో భాగమైన నన్హి కలి ముందుకు వెళ్తుంది. మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్లో నన్హి కలి విద్యార్థులకు స్థానిక నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమక్షంలో ఎస్ ఏ లు పావని, వెంకట లక్ష్మి స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. పాఠశాలలోని సుమారు 326 మందికి విద్యార్థులకు స్పోర్ట్స్ షూ, టీ షర్ట్స్, బుక్, పెన్, సానిటరీ నాప్కిన్స్ తో కూడిన కిట్లను పంపిణీ చేశారు. బాలికలకు క్రీడలలో శిక్షణ ఇవ్వడంతో పాటు స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం అభినందనీయమని కూటమి నాయకులు అన్నారు. నాంది ఫౌండేషన్ లోని ప్రాజెక్ట్ నన్హి కలి ఇచ్చిన స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.అరుణ కుమారి అన్నారు. నన్హి కలి ప్రోజెక్ ద్వారా స్పోర్ట్స్ శిక్షణ పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రెసిడెంట్ మజ్జి సోమేష్ , వార్డు టీడీపీ మహిళ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, 61వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థి చంద్రమౌళి, జనసేన వార్డు అధ్యక్షురాలు శంకరమ్మ , పైడి రాజు తో పాటు హెచ్ పి సి ఎల్ యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.అరుణ కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యంనంపేటలో రియల్ ఎస్టేట్ కార్యాలయం దగ్ధం



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ గ్రామంలో మల్లికార్జున రియల్ ఎస్టేట్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మంటలు చెలరేగి కార్యాలయంలోని ఫర్నిచర్ మిగతా సామాగ్రి పత్రాలు పూర్తిగా దగ్ధమై పోయాయి. కార్యాలయం యజమానులు రేగు లింగం యాదవ్, రేగు కుమార్ యాదవ్, నరి శంకర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం కావడంతో ఉదయం కార్యాలయంలో తెలుగు సాంప్రదాయ ప్రకారం దేవుళ్ళ చిత్రపటాలకు పూజలు చేస్తారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉదయం దీపం వెలిగించి పూజ చేసినట్లు వారు తెలిపారు. మేము మధ్యాహ్నం వరకు కార్యాలయంలోనే ఉండి ఆ తరువాత భోజనం చేయడం కోసం కార్యాలయాన్ని మూసివేసి ఇంటికి వెళ్లడంతో కార్యాలయంలో ఉన్న ఎలుకలు ప్రసాదం తినే క్రమములో దీపాన్ని కింద పడేసి ఉండొచ్చని వారు భావిస్తున్నారు. దీంతో మంటలు మెల్లిమెల్లిగా అంటుకొని కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్ కాగితాలన్నీ కూడా పూర్తిగా దగ్ధమైనట్లు వారు తెలిపారు. ఇది గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే, పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు, అగ్నిమాపక దళానికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఇటు పోలీసులు అటు అగ్నిమాపక దళాలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేసినట్లు వారు తెలిపారు. ఈ సంఘటనలో దాదాపు రెండు లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రియల్ ఎస్టేట్ కార్యాలయం యజమానులు తెలిపారు.

# అయోడిన్ లోపాలపై విద్యార్థులకు అవగాహన




**మద్దూర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం రెనివట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అయోడిన్ లోపం వలన ఏర్పడే రుగ్మతల గురించి డా.శ్రీకాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్,ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ప్రసాద్ లు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డా.శ్రీకాంత్ మాట్లాడుతూ అయోడిన్ లోపం నుండి వచ్చే రుగ్మతలు గాయిటర్, క్రెటనిజం, న్యూరోమేటర్, థైరాయిడ్ వంటి రోగాలు వస్తాయని అందుకే అందరూ సముద్ర ఆహారాలు, చేపలు, గుడ్డు, పాలు, పాల పదార్థాలు మాంసం. అయోడైజ్డ్ ఉప్పు. బచ్చలి కూర, ఇనుము అధికంగా ఉండే ఆహారాలు. ఉసిరి, జామ, నిమ్మ, విటమిన్-సి అధికంగా ఆహారాలు, నారింజ పెరుగు, రాగులు లాంటివి తోపాటు రోజు ఆహారంతో పాటు పళ్ళను, ఆకుకూరలు తినాలని. అయోడిన్ లోపం వలన వచ్చే రుగ్మతలు వయసుతో నిమిత్తం లేకుండా వస్తాయని కావున మన ఆహార అలవాట్లలో మార్పులు తీసుకొని రావాలని, ప్రాపర్ డైట్, సమతుల ఆహారంపై, విటమిన్ లోపం వలన వచ్చే రుగ్మతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ అయోడిన్ లోపం నుండి వచ్చే రుగ్మతలు గురించి అవగాహన సదస్సులు తెలంగాణ లోని 12 జిల్లాలతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 30 జిల్లాలలోని పాఠశాల విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల వచ్చే రుగ్మతల గురించి అవగాహన కల్పించిన ఇన్స్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, బాలరాజ్, సతీష్,సాయి కుమార్, బ్రహ్మయ్య, భాను ప్రసాద్, రాజేష్, ఇన్స్యూట్ ఫర్ గ్లోబల్ డిపార్ట్మెంట్ వాలంటీర్ లు శ్రీకాంత్ రెడ్డి, నర్సిములు, కిరణ్, కృష్ణ, రాధ విద్యార్థులు పాల్గొన్నారు.



ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి వదిన బండారి పద్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులవగా శుక్రవారం పద్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, శాసనమండలి బిఆర్ఎస్ పార్టీ విప్ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

*-సైనిక్ పురి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):*

# పహాడీషరీఫ్ లో వ్యక్తి అదృశ్యం



**మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృష్టమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కృష్ణ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ నెల 6న ఉదయం 8:30 గంటలకు కుమారుడు తన భార్యతో కలిసి పనికి వెళ్లారు. తరువాత సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. అతని తండ్రి చెల్లా కృష్ణ (56) ఇంట్లో కనిపించలేదు. దీంతో ఫిర్యాదుదారుడు చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో అతని గురించి వెతినా ఫలితం లేకపోయింది. గతంలో అతని తండ్రి కొన్ని సార్లు సమాచారం లేకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. ప్రస్తుతం తప్పిపోయిన కృష్ణ ఇప్పటివరకు ఇంటికి రాలేదని కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు కొత్తపల్లిలో ఎస్ఎఫ్ఐ మహాసభ

## ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ పవన్ కుమార్




**మద్దూర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జరిగే కొత్తపల్లి మండల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహాసభ సందర్భంగా స్థానిక భూనేడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ లోగో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్ఎఫ్ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకట్, జిల్లా కో కన్వీనర్ పవన్, జిల్లా ఉపాధ్యక్షులు కాశి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సోషలిజం అనే లక్ష్యాలతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, విద్యారంగం సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని విద్యార్థులకు అన్ని విధాలుగా పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని నూతనంగా ఏర్పాటు చేసిన కొత్తపల్లి మండలానికి ప్రభుత్వ కళాశాల, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో జరగబోయే ఎస్ఎఫ్ఐ కొత్తపల్లి మండలం ప్రథమ మహాసభలు విజయవంతం చేయాలని విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**సింగరేణి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని పెద్దమడం పల్లి గ్రామంలో శుక్రవారం వివో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏటీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఐసిడిఎస్ గాంధీనగర్ సెక్టర్ సూపర్వైజర్ గీత బాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం, సూపర్వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు వివాహం చేయాలని, 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేస్తే గర్భవతి సమయంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి యం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ గీతబాయి, సీసీ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# సిఐ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కలికోట



**కూకట్పల్లి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** కూకట్పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, బాలాజీ నగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావుకు కూకట్పల్లి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్పుత్ కలిసి వారికి పూల బోకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కూకట్పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ.జంగీర్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, శంకర నాయక్, బాలయ్య,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు విచ్చేసిన సందర్భంగా వారికి కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీను నాయక్, రామిడి నర్సిరెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమన్, నవీన్, అవినాష్ తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

-బాలాపూర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):

## అరోరా కళాశాల విద్యార్థి అదృశ్యం



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** అరోరా కళాశాల విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔషపూర్ అరోరా కళాశాలలో దొమ్మట రాజేష్ (20) బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తన స్నేహితులు అయినటువంటి ధనుష్, వేణు లతో కలిసి బాలాజీ నగర్ లో రూమ్ కిరాయికి తీసుకొని, కాలేజీకి వెళ్తూ వస్తుంటారు. ఈనెల 12 న ఉదయము సుమారు 9 గంటల ప్రాంతంలో రాజేష్ తన తమ్ముడికి ఫోన్ చేసి మాట్లాడిన తర్వాత ఫోన్ స్విచాఫ్ అయిందని, అప్పటినుండి అతనితో ఎలాంటి ఫోన్ కాంటాక్ట్స్ లేకపోవడంతో అతని ఆచూకీ కోసం వెతకడం మొదలుపెట్టారు. దీంతో రాజేష్ ఎక్కడా కనబడక పోవడంతో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రాజేష్ తండ్రి దొమ్మట సంజీవులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అదృశ్యమైన రాజేష్ జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం వాస్తవ్యులు ఇతని ఆచూకీ తెలిసినవారు ఘట్కేసర్ పోలీసులకు సమాచారం అందివ్వాలని ఘట్కేసర్ పోలీసులు కోరారు.

## మిత్రుడు అభిషేక్
### రెండు బైకులు ఢీ కొని ఒకరి మృతి
### మరో ఇరువురికి తీవ్ర గాయాలు



**బెజ్జంకి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** మండలంలోని రేగులపల్లి స్టేజ్ వద్ద శుక్రవారం రెండు బైకులు ఢీ కొని ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాన కొండూరుకు చెందిన అభిషేక్(23), అతని బంధువు భాను ప్రసాద్ ఇరువురు కలిసి వారి పల్సర్ పై రేగులపల్లి స్టేజి వద్ద కరీంనగర్ వైపు యు టర్న్ తీసుకుంటుండగా సిద్దిపేట నుండి కరీంనగర్ కు వెళ్తున్న ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ యూటర్న్ వద్ద వారిని ఢీ కొట్టింది. దాంతో బైక్ పైన ఉన్న వారికి గాయాలు అయ్యాయి వెంటనే వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పల్సర్ బైక్ పైన ఉన్న అభిషేక్ సిద్దిపేటలో చికిత్స పొందుతూ మరణించాడు. భాను ప్రసాద్, రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ నడుపుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయినాయి. వారు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించారు. అతివేగంగా బైక్ నడిపిన రాయల్ ఎన్ఫీల్డ్ డ్రైవర్ అభినయ్ పైన మృతుని తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బెజ్జంకి ఎస్సై కృష్ణ రెడ్డి.

## ఊటూరు ఇసుక రీచ్ ను పరిశీలించిన ఏ డి



**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు మండలం ఊటూర్ గ్రామంలోని ఇసుక రిచ్ లను శుక్రవారం రోజున కరీంనగర్ మైనింగ్ ఏ డి రాఘవ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ దగ్గరలో సిసి కెమెరాలు ఎందుకు లేవని సిబ్బందిని, ప్రశ్నించారు. అదేవిధంగా వేబిల్ కాంట ఎందుకు లేదని అందువలనే అధిక మొత్తంలో అధికలోడుతో లారీలలో ఇసుక వెళ్తుందని సిబ్బందిని మందలించడం జరిగింది. ఎట్టి పరిస్థితులలో ఓవర్ లోడ్ వెళ్ళొద్దని, డంపింగ్ యార్డ్ దగ్గర ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. వాగులో ఇసుక తీసిన లోతును చూసి విస్మయానికి గురయ్యారు. వీరి వెంట మైనింగ్ ఏ జి వెంకటేశ్వం రావు, టీ జి ఎం డి టీ సి పి ఓ తారక్, ఎస్ ఆర్ ఏ లు శ్రాషాబాద్, సాయిదీప్, ఎస్ ఆర్ ఓ తదితరులు ఉన్నారు.

## 70 వేల లంచంతో పట్టుబడ్డ గచ్చిబౌలి డివిజన్ ఎడిఇ సతీష్
### కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** గచ్చిబౌలి లోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో ఎసిబి సోదాలు. 70 వేల రూపాయలు లంచం తీసుకుని పట్టుబడ్డ గచ్చిబౌలి డివిజన్ ఎడిఇ సతీష్ కుమార్. కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ అధికారుల తనిఖీలు.

# మహిళలు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు

- భారత సంస్కృతికి విశేష కృషిచేసిన అహల్యా బాయి
- వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితం
- పాడి, పంట రైతుకు రెండు కళ్ళు




**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత, వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలు విజయవంతంగాకొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని , జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి, సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగు పరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత, ధీరవనిత అహల్యబాయి హోల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కళ్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారు పేరుగా నిలిచారన్నారు. మమ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వాలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని, ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ వ్యవసాయ విధానమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి, నీరు, గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం, ఉపాధి కలిగించు కోవచ్చన్నారు. పాడి పశువులు, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూల మైనవన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహ కార్య వాహిక కామారపు మంజుల, నగర కార్యవాహిక కళ్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తితో పాటు కరీంనగర్ డైయిరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ గ్యాప్ పొలంబడి శిక్షణ కార్యక్రమం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** మండలంలోని కందిపాడు గ్రామంలో వరిలో మెలైన యాజమాన్యం పద్ధతుల పొలంబడి -ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ పై వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య రైతులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరిలో మేలైన పంట సాగు పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో సిపారసు చేసిన రాసాయణాలు,సిపారసు మోతాధులు, సిపారసు చేసిన సమయానికి వాడి రసాయన రహిత పంటదిగుబడులు సాధించాలని సూచించారు. సూడోమోనాస్ 10 గ్రాములు కె.జి.విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేయుట ద్వారా విత్తనాల ద్వారా సంక్రమించు తెగుళ్లు అరికట్టుట,వరి నెలరోజులలోపు నాటుట, పై పై నాటుట, కుదురుకు 2-3 మొక్కలు నాటుట, చదరపు మీటర్ లో 44 కుదుళ్ళు ఉండేలా మొక్కల సాంద్రత ఉండేలా నాటుకోవాలని, ప్రతి 2 మీటర్లకు దారులు ఏర్పాటు చేయుట ద్వారా గాలి, వెలుతురు దారాలం గా తగులుటయే కాక సస్యరక్షణ చర్యలు చేపట్టుటకు అనుకూలత ఉండును. భూసార పరీక్షలు ప్రకారం సిఫార్సుమొతాదు లో ఎరువులు వినియోగించుట, పచ్చిరొట్ట ఎరువులు వాడి భూమిలో సేంద్రియ కార్బన్ శాతం పెంచుట చేయాలి అని తెలిపారు.వరి నాటిన 24 నుండి 27 రోజులలో మడిలో నీరు తీసి పీసు నేర్రె వచ్చే వరకు ఆగి నీరు పెట్టిన అధిక పిలకలు తోడుతుందని తద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ప్రసాదరావు, వల్లాల నరసింహారావు, జి.వెంకటరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి తదితర పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవే మరియా పాఠశాల వార్షికోత్సవం





**హబ్సిగూడ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** అవే మరియా పాఠశాలలో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. గత విద్యా సంవత్సరంలో సాధించిన విజయాలను, ముఖ్య సంఘటనలను గుర్తు చేసుకుంటూ రానున్న విద్యాసంవత్సరాన్ని స్వాగతిస్తూ భవిష్యత్తు కోసం విద్యార్థులలో ప్రోత్సాహాన్ని పెంపొందిస్తూ గత మూడు సంవత్సరాల క్రితం ఒక చిన్న విత్తనంగా నాటబడి ఎంతో మహోన్నతంగా ఎదిగి, విద్యా కుసుమాలను అందిస్తూ విద్యా పరిమళాలను వెదజల్లుతూ ఎందరికో ఆదర్శవంతంగా నిలుస్తుంది. పాఠశాల అనేది కేవలం ఒక అందమైన భవనం మాత్రమే కాదు భవిష్యత్తును నిర్ణయించే ఒక అందమైన దేవాలయం అని నిరూపిస్తూ విద్యకు మించిన వెలుతురు కిరణం మరేదీ లేదని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతుంది. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి అతిరథ మహారథులు తరలివచ్చారు. ముఖ్య అతిథులుగా కార్డినల్ పూలఅంథోని,వైస్ చైర్మన్ ఎరువ బాలశౌరి, సి.ఎస్.బి ఐఏఎస్ సంస్థ వ్యవస్థాపకురాలు ఎమ్.బాల లత (ఐఏఎస్), సైంటిస్ట్ రామమోహన్ కురకల్వ హాజరై విద్యార్థుల కోసం ఉపన్యాసం అందించి వారికి ఎన్నో సలహాలు, సూచనలు అందించారు. అలాగే విద్యార్థులు వారి చక్కని నృత్య ప్రదర్శన, మధురమైన గానం ద్వారా వారి ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి ముఖ్య అతిథులకు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయ ప్రతాప్ కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

# ఇల్లందులో కలెక్టర్ పర్యటన



### విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం

**ఇల్లందు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు. టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు. పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా, మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి, మెనూ ఎలా ఉందని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తహసీల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తిపై దాడిని ఖండించిన బార్ అసోసియేషన్



**రామన్నపేట, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో రంగారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ ఈ రోజు రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎం ఏ మజీద్, గాలి లింగయ్య, సంగిశెట్టి బాలరాజ్, ఏళ్ల శ్రీశైలం, బర్ల డేవిడ్, జగతయ్య, దినేష్ కుమార్, నోముల స్వామి, సుక్క శ్రావణ్ కుమార్, దంతూరి సత్తయ్య, మామిడి వెంకటరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వలిగొండ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వెల్వర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరిగింది. గట్టు గణేష్ తండ్రి పాపయ్య 14 వేలు గుండు సుజాత భర్త రామకృష్ణ 60 వేలు చిన్నము సత్యనారాయణ తండ్రి చక్రపాణి 44 వేలు, 57 వేలు చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి చంద్రయ్య కల్కూరు చంద్రయ్య, బూడిద బిక్షం, బైరు సైదులు, పిట్టల గణేష్, బూడిద జహంగీర్, పోలెపాక ప్రభాకర్, శౌరి, దుద్దు రమేష్, చెవ్వ వెంకటేశం, ఎడవెల్లి నరసింహరాజు, మధు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు..
### జక్కిడి ప్రమాణ స్వీకారానికి తరలిన నేతలు
### ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్




**ఉప్పల్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ హబ్సిగూడ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీగా బయలుదేరి యువజన నాయకులు అమరవీరుల స్తూపం నుండి గాంధీభవన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కిషోర్, సచిన్,ఉప్పల్ ప్రధాన కార్యదర్శి జాఫర్, డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్, జయంత్,వాసు, అశోక్, అరుణ్, ప్రశాంత్ ఉప్పల్, నవకాంత్, చరణ్, షాహిద్,రేవంత్, అఖిల్, వినేష్, గంగ,బాపి రెడ్డి, పాషా, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించండి

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపునిచ్చారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు గురించి దేశంలో, రాష్ట్రంలో చర్చించుకునే స్థాయిలో భారీ మెజారిటీ సాధించాలని కోరారు. శుక్రవారం గన్నవరం పట్టణంలోని స్రవంతి పాఠశాలలో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (డెమొక్రటిక్) ఆధ్వర్యంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులని పెద్దల సభకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ లాంటి వ్యక్తులను కచ్చితంగా పంపుతారని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కన్నా గొప్ప వారు ఎవరు లేరని ఆలపాటి గెలుపు ద్వారా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పోటీలో లేనప్పటికి ఈ ఎన్నికలను తేలికగా తీసుకోకూడదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, కూటమి పాలనకు ఈ ఎన్నికలు ఒక పరీక్ష అని తెలిపారు. రాష్ట్రానికే తలమానికంగా మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గన్నవరం అభివృద్ధి అజెండాగా తాను పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయిని స్పష్టం చేశారు. గన్నవరం పట్టణంలో ఎన్టీఆర్, మహాత్మా గాంధీ నూతన విగ్రహాలను ఏర్పాటు చేస్తామని అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి సుందరీకరణ పనులను చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. గన్నవరం అనగానే గన్నవరం అభివృద్ధి తెలియచెప్పేలా హెచ్ సి ఎల్, ఎయిర్పోర్ట్ లాంటి అభివృద్ధిని ప్రజలకు చూపించాలని మీడియా వారిని ఈ సందర్భంగా కోరారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి దేశంలో రాష్ట్రంలో చర్చించుకునే స్థాయిలో భారీ మెజారిటీ సాధించాలని కోరారు. కార్యక్రమం లో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల పరిశీలకులు వీర బాబు, టీడీపీ పరిశీలకులు వడ్రాణం హరిబాబు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీబీ చైర్మన్ల.. పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగింపు

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



**ఖమ్మం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ చైర్మన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 15 నాటికి గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగించింది. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘం చైర్మన్ పదవి కాలాన్ని ఆరు నెలలు పొడిగింపు నిర్ణయంతో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## పుల్వామా మృతులకు హిందూ జాగృతం సభ్యుల నివాళులు



**పెబ్బేరు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** పుల్వామా ఉగ్రదాడి జరిగి నేటికి ఆరేళ్లయింది. ఈ ఘటనలో అమరులైన వీరజవాన్లకు ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం హిందూ జాగృతం ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. '2019లో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు నివాళులు. మీ త్యాగం, దేశం పట్ల మీ అచంచలమైన అంకిత భావాన్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు'అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**నాగారం, ఫిబ్రవరి 14 (నూఘా న్యూస్):** మేడ్చెల్ జిల్లా కీసర మండలం, నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జ్యూబ్లిహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, కళ్లు పరీక్షించి అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్లను అందచేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నాయకులు రాజగోపాల్ మాట్లాడుతూ చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, మంచిని పది మందిలో తెలుపాలనీ ఏదైనా పొరపాటు జరిగితే ఆ వ్యక్తికే చెప్పాలని వివరించారు. రాజకృష్ణ, అరుణ్ మాట్లాడుతూ మీ భవిష్యత్ సంపాదనలో కొంతైనా సహాయం చేయాలన్నారు. నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత పేద పిల్లలు వుంటారు కాబట్టి వారికి సహాయం చేయడం చాలా సంతోషం అన్నారు. నాగారం మునిసిపల్ చుట్టు పక్కల ఉన్న రాంపల్లి, జవహర్ నగర్, దమ్మాయిగూడ లాంటి పాఠశాలలో కూడా సేవలు అందించాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోరుకునే ఉపాధ్యాయులు నాగారం పాఠశాల కి రావడం విద్యార్థులకు, ఈ ప్రాంతానికి అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి.రాములు, ఉపాధ్యాయులు అరవ తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధిపై రక్త నమూనాల సేకరణ

### కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప



**వికారాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** బోదకాలు వ్యాధి ప్రబలకుండా ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలో భాగంగా బోదకాలు వ్యాధి నిర్ధారణ నిమిత్తం రక్త నమూనాలను సేకరించడం జరిగిందని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్. పకీరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆదేశానుసారం బోదకాలు వ్యాధి నిర్ధారణలో భాగంగా ఈ నెల 3వ తేదీ నుండి, 13వ తేదీ వరకు రాత్రిలలో ఇంటింటికి తిరిగి రక్త నమూనాలను సేకరించడం జరిగిందని వివరించారు. సేకరించిన రక్త నమూనాలతో వ్యాధి నిర్ధారణ పరిశీలన కొనసాగుతుందని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మండలం రుద్రారం, బొంరాస్పేట్ మండల పరిధిలోని రేగడి మైలారం, చిలుమల మైలారం, దౌల్తాబాద్ మండల పరిధిలోని నీటూరు, నందారం గ్రామాలలో పర్యటించి, రాత్రి 8 గంటల నుండి, రాత్రి 12 గంటల వరకు గ్రామాలలో ఉంటూ బోదకాలు వ్యాధిని అనుసరించి రక్త నమూనాలను సేకరించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులకు, ల్యాబ్ టెక్నీషియన్లకు, ఆరోగ్య సహాయకులకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పాలనను అన్ని రంగాల్లో దోపిడీ



### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి


**పెబ్బేరు, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ మేలు జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడతల వారీగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలోని పెబ్బేరు, తోమాలపల్లి, శాఖాపూర్, రామమ్మపేట, రాంపూర్, యాపర్ల, గుమ్మడం, తిప్పాయిపల్లి, నాగసానిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి శకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుని ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చే పనిలో సర్కారు నిమగ్నమైందన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు. ధరణిలో మార్పులు చేసి తహసీల్దార్ కార్యాలయాల్లోనే భూ సమస్యలు పరిష్కరించేలా ఓ కమిటీని వేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, నిర్మాణాలకు డబ్బులు అందజేస్తామన్నారు. రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నారు. కాలుష్యం లేని పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీర్చుతానన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా భావించి ముందుకు పోతానన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎద్దుల విజయవర్దన్ రెడ్డి, నాయకులు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, రంగాపురం బి.రాంచంద్రా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ సాగర్, యుగంధర్ రెడ్డి, రంజిత్ కుమార్, శ్రీహరిరాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, ఆవుల కురుమూర్తి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మార్గదర్శకంగా సేవాలాల్ బోధనలు



**ఖమ్మం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా,ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను,దసామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.

## గిరిజన ఉద్యోగులకు నేడు క్యాజువల్ లీవ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు ప్రకటించింది. గిరిజన ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇస్తున్నట్లు జీవో జారీ చేసింది. అన్ని శాఖల్లో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే పబ్లిక్ హాలిడే ఇవ్వాలని గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతుండగా, క్యాజువల్ లీవ్ ను మంజూరు చేసింది.

## జెకె సి టి ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి బోర్లు







**చింతూరు, ఫిబ్రవరి 14(నిఘా న్యూస్):** జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్టీ కాలనీ మీడియం వారి గుంపు,లో 32,500. చింతూరు సిఎస్ఐ చర్చిలో 41,500 వ్యయంతో రెండు త్రాగునీటి బోర్లను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి.టి ట్రస్ట్ చైర్ మెన్ జమాల్ ఖాన్ ఏర్పాటు చేశారు. వేసవికాలం సమీ పించడం తో ప్రజలు త్రాగునీటి సమస్య ను ఎదుర్కొంటున్న నేపథ్యం లో జెకె సి టి ట్రస్ట్ ద్వారా ప్రజల అభ్యర్థన మేరకు బోర్లను ఏర్పాటు చేసారు. ప్రధాన కూడలి చర్చ్ వద్ద ప్రజలకు అందుబాటులో ఉండేలా బోర్ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా ఉండాలని బ ోరు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కరక తమయ్య, మానె సత్యన్నారాయణ, సాల్మన్రాజు, శ్రీరాం, సురేష్ చౌదరి, చర్చ్ ఫాదర్ సంఘం పెద్దలు చదలవాడ విజయకుమార్, జీవన్న కుమార్, రమేష్, ట్రస్ట్ సభ్యులు రియాజ్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

## నకిలీ హార్పిక్ తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

అంబర్ పేట్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని, అతని వద్ద బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న మరో ఇద్దరిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నింబోలి అడ్డాకు చెందిన పురుషోత్తం డ్యూక్ గత కొంతకాలంగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని సేకరించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. శుక్రవారం పురుషోత్తం నింబోలిఅడ్డా రైల్వే బ్రిడ్జి వద్ద రేషన్ బియ్యాన్ని అలమల బుదేష్ యాదవ్, మహమ్మద్ కురుల్లాలకు విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ ఎస్ఐ నరేష్ ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు క్వింటాళ్ల పిడిఎస్ రేసులో స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తి అరెస్టు నకిలీ హార్పిక్ స్వాధీనం నకిలీ హార్పిక్ ను తయారుచేసి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేశారు. గోల్నాక వెంకటేశ్వర నగర్ కు చెందిన గౌతం చంద్ బాత్రూంలో శుభ్రం చేసే నకిలీ హార్పిక్ ను తయారుచేసి విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కాచిగూడ శుక్రవారం అతడిని అరెస్టు చేసి 10 కాటన్ల నకిలీ హార్పిక్ స్వాధీనం చేసుకున్నారు.

# ముక్రం జాహి మస్జీద్ నూతన కమిటీ నియామకం



మధిర, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): మధిర పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ముక్రం జాహి మస్జీద్ కు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు నూతన కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు.ప్రెసిడెంట్ గా ఎండి.అస్మతుల్లా, వైస్ ప్రెసిడెంట్ గా షేక్.జహంగీర్, సెక్రటరీగా సయ్యద్ సాదిక్ అలీ, జాయింట్ సెక్రటరీగా ఎండి.ఖాజా, ట్రెజరర్ గా సయ్యద్ ఆరీఫ్,సయ్యద్ రబ్బానీ హుస్సేన్,షేక్ గౌసుద్దీన్, షేక్ ఇస్మాయిల్,షేక్ షారుక్ ఖాన్,ఎండి సుభాని,ఎండి రఫీ ఉల్లా లను కమిటీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండి.అస్మతుల్లా మాట్లాడుతూ,గత రెండు సంవత్సరాలుగా అక్రమంగా ముతవల్లి అధికారం తీసుకొని మస్జీద్ ని ఆక్రమించుకొని మోసపూరితంగా స్థలాలను కాజేయాలని చూసిన ఎండి అమానుద్దీన్ అనే అతనిని ముతవల్లి బాత్యతల నుంచి తొలగించి మసీదును మళ్లీ మధిర ప్రజలకు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర బోర్డు వారికి,పట్టణ ముస్లిం ప్రజల ఇబ్బందులను తెలుసుకొని అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు.

# ట్రంప్ రెసీప్రోకల్ ప్రకటనతో ఒడిదుడుకులు

## భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారమంతా భారీ నష్టాలను చవిచూసింది. లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు.. దానికి తోడుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. మొత్తంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,774.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రెండు బెంచ్ మార్క్ సూచీలు కోలుకున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. సెన్సెక్స్ ఉదయం 76,388.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,138.97) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,439.64 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 199 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 వద్ద స్థిరపడిరది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 86.84 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మరింత పెరిగి 2960 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. 3 వేల డాలర్ల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత మదుపర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రధాన కంపెనీలు సైతం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించకలేక పోవడం మార్కెట్ల నష్టాలకు మరో కారణంగా నిపుణులు భావిస్తున్నారు. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తాజాగా ప్రధాని మోదీ పర్యటన తర్వాత కూడా ట్రంప్ ఆలోచనలో మార్పు కనిపించలేదు. టారిఫ్‌లు తగ్గించే ప్రసక్తేలేదని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా రెడ్‌లోనే కొనసాగాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75, 939 దగ్గర ముగియగా.. నిఫ్టీ 102 పాయింట్లు నష్టపోయి 22, 929 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 86.83 దగ్గర ముగిసింది.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, ట్రెంట్ అత్యధికంగా నష్టపోగా బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాభపడ్డాయి. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2 శాతానికి పైగా క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతానికి పైగా క్షీణించింది. విరీడియా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక్, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎనర్జీ 1-3 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

# రవాణా సమస్యలకు పరిష్కారం చూపాలి

- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి
- నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచనలు



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా విరీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్‌టిఎ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్, పన్ను వసూలు, లైసెన్స్, ఫిట్నెస్, తనిఖీలు, రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , విరీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు, రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల విరీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ విరీద విరీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని, 8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. విరీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసి లు శివ లింగయ్య, చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# వల్లభనేనిని మించిన దానకర్ణుడు ఎవరైనా ఉన్నారా...!

- రెండు రోజులుగా హౌస్ అరెస్ట్ లో ఉంచారు ?
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టు చేస్తారా
- జడ్పీటీసీ అన్నవరపు



గన్నవరం, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): గన్నవరం నియోజకవర్గంలో పేదలకు గాని, గ్రామాల అభివృద్ధికి గాని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ని మించిన వారు లేరని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని గురువారం ఉదయం నుండి నన్ను హౌస్ అరెస్టు చేశారని అన్నారు. అయినా వాస్తవాలను బయట పెడుతూనే ఉంటానని, ఈ సందర్భంగా కొన్ని ఘటనలు ప్రజల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కరోనా టైమ్ లో ఏక్కడ దొరకని సమయంలో కూడా తన స్వంత నిధులతో వందల అక్సిజన్ సిలెండర్లు ప్రజల అవసరాలకు కొని ఇవ్వటం మరియు కరోనా భాధితులకు డబ్బులు లేవని చెబితే హాస్పిటల్ కి తానే చెల్లించినది ప్రజలకు అందరికి తెలుసునని అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యలకు లక్షలాది రూపాయలు ఇచ్చారని అన్నారు. పేదలు వివాహాలు, కర్మకాండలకు, వృద్దులకు, వికలాంగులకు వంశీ చేసిన సహాయం నియోజకవర్గం ప్రజలు మర్చిపోలేని అన్నారు. రైతులకు పట్టిసీమ కాలువ ద్వారా సాగుకు నియోజకవర్గ పరిధిలోని మాడిచర్ల నుండి పాతపాడు గ్రామం వరకు ఉన్నా అన్ని గ్రామాలకు తన స్వంత నిధులతో మోటార్లు కొని ఇచ్చిన విషయం, ప్రజలు మంచినీరు కోసం కొన్ని గ్రామాలలో వాటర్ ప్లాంట్లు నిర్మించిన విషయం, గన్నవరం విమానాశ్రయం కోసం భూ సేకరణలో రైతులను ఒప్పించటంలో కీలక పాత్ర వహించినది, పోలవరం పట్టిసిమ కాలువ తవ్వకంలో పనులు చేయటానికి కావాల్సిన వాహనాలు సరఫరా చేసిన సహాయంలో, మల్లవల్లి పారిశ్రామిక ఏర్పాటుకు అక్కడ రైతులను వొప్పించి ఆ పరిశ్రమలకు చేసిన కృషి, గన్నవరం నియోజకవర్గంలో ప్రజలు మర్చిపోలేరని అన్నారు. అటువంటి వంశీ పై నిందలు మోపటం జైలుకు పంపటం పై రెడ్ బుక్ ప్రభుత్వంపై ప్రజలు చీకొడుతున్నారని అన్నారు. వంశీ కడిగిన ముత్యాం లాగా బయటకు వస్తారని ఆమే అన్నారు. నన్ను రెండు రోజుల నుండి ప్రభుత్వం పోలీసులతో హౌస్ అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆమె అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత




వలిగొండ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి మాదిరె (చిమ్మలబావి) చెందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి కీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 36 వేలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గోపరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు చిల్లర స్వామి యూత్ నాయకులు కోమటిరెడ్డి మల్లారెడ్డి పాలకూర్ల మత్స్యగిరి బండారి వెంకట్ రెడ్డి నల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జాగృతి పావనిని పరామర్శించిన కవిత



బాలాపూర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ నందు నివసిస్తున్న తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మిర్యాల పావని క్యాన్సర్ తో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బీఆర్యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్ రాజ్, స్థానిక మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న బర్డ్ ఫ్లూ.. పడిపోయిన చికెన్ అమ్మకాలు



పెబ్బేరు ఫిబ్రవరి14 (నిఘా న్యూస్): కోళ్లకు వైరస్ సోకుతుందనే ప్రచారంతో జిల్లా వ్యాప్తంగా చికెన్ అమ్మకాలు ఒక్కసారిగా పడిపోయాయి. చికెన్ తిన్న వారికి కూడా వైరస్ సోకే ప్రమాదముందని,చికెన్ తో పాటు గుడ్లు కూడా తినొద్దనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు చికెన్ దుకాణాల సమీపంలోకి వెళ్లేందుకు కూడా జంకుతున్నారు.దీంతో పట్టణంలోని చికెన్ సెంటర్లు కొనుగోలు దారులు లేక వెలవెలబోతున్నాయి. ముక్క లేనిదే ముద్ద దిగని చికెన్ ప్రియులు కూడా ప్రత్యామ్నాయం వెతుక్కుంటున్నారు. పొరుగున ఉన్న తెలుగు రాష్ట్రమైన ఏపీలో బర్డ్ ఫ్లూ కారణంగా లక్షలాది కోళ్లు చనిపోయాయి. దీంతో అక్కడి నుండి కోళ్లు తెలంగాణలోకి, ప్రత్యేకించి వనపర్తి జిల్లా ప్రాంతానికి రాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కోళ్లతో వచ్చిన వాహనాలను వెనక్కి తిప్పి పంపుతున్నారు. తెలంగాణలో ఈ వైరస్ ప్రభావం అంతగా లేనప్పటికీ ప్రజలు మాత్రం చికెన్ కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. అయితే, చికెన్‌లో ఏదైనా వైరస్ ఉంటే 60 నుండి 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద చనిపోతుందని నిపుణులు చెబుతున్నా చాలా మంది బర్డ్ ఫ్లూ భయంతో దానికి దూరంగా ఉంటున్నారు. గతంలో రోజుకు క్వింటాళ్ల కొద్దీ కోళ్లను,కోడి మాంసాన్ని విక్రయించిన వ్యాపారులు అందులో ఇప్పుడు 10 నుంచి 20 శాతం అమ్మకాలు కూడా చేయలేకపోతున్నారు. గత మూడు నాలుగు రోజుల్లో చికెన్ అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. సగానికి పడిపోయిన ధరలు రెండు రోజుల క్రితం వరకు కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.220 కి విక్రయించారు. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపించందనే కారణంతో కొనేవారు లేక పోవడంతో వీటి ధరలు దాదాపుగా సగానికి పడిపోయాయి. ప్రస్తుతం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ధరలు ఉన్నాయి. కిలో రూ.130 నుండి రూ.150 వరకు విక్రయించడం ధరలు ఎలా పడిపోయాయో ఇట్లే అర్థం అవుతోంది. చికెన్ బాటలోనే కోడిగుడ్ల అమ్మకాలు కూడా క్షీణించాయి. వైరస్ ప్రభావం గుడ్లపై అంతగా లేనప్పటికీ గుడ్లను కూడా కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదు. కోడి గుడ్డు ధర కూడా 15 నుంచి 20 శాతం పడిపోయాయి. కలకలలాడుతున్న ఫిష్, మటన్ మార్కెట్లు బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ షాపులు వెలవెలబోతుంటే మరోవైపు చేపల మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. సాధారణంగా కొర్రమీను కిలో గతంలో రూ. 400- 450 మధ్య విక్రయించగా ప్రస్తుతం ఇది రూ.500-600 గా ఉంది. రొయ్యలు కిలో రూ.400, బొచ్చ ,రవ్వ చేపలు రూ.180 నుంచి రూ.200 లు ఆపై విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ చేపల విక్రయాలు పెరిగాయి. కోళ్లకు ఫ్లూ భయంతో నాన్ వెజ్ ప్రియులు మాంసం కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పట్టణంలోని మటన్ దుకాణాలలో కూడా విక్రయాలు ఒక్కసారిగా పెరిగి పోయాయి.




## భారత్ కే అన్‌మోల్ నటి ఖుష్బూ

- భారత్ కే అన్‌మోల్ మూడవ ఎడిషన్‌లో మహిళా ప్రముఖులకు పురస్కారం
- ముఖ్య అతిధిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఈనెల 13న జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పూర్తిగా మహిళలకే అంకితం చేస్తూ భారత్ కే అన్‌మోల్ మూడో ఎడిషన్‌ను తాజ్ డెక్కన్ హెూటల్లో ఘనంగా నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు, భారత్ కే అన్‌మోల్ సహ రూపకర్త, జాతీయ మానవహక్కుల సంఘం(హెచ్ఆర్ఏ) ఛైర్మన్ డా.మహమ్మద్ నిజాముద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైనట్లు తెలిపారు. అయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఘన విజయాలు సాధించినవారిని గుర్తించి గౌరవించే భారత్ కే అన్‌మోల్-23లో న్యూఢిల్లీలో ప్రారంభమైందన్నారు. ఈసారి కేవలం మహిళల్లో మాత్రమే విజేతలను గుర్తించి వారిని వెలుగులోకి తీసుకురావడం ద్వారా ఇది మరింత విభిన్నంగా సాగిందన్నారు. ఈ అవార్డులను ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ కు బహూకరించినట్లు చెప్పారు. విజేతలకు సెల్యూట్ చేయడం, మహిళా వ్యాపారవేత్తలను గౌరవించడానికే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినట్లు చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, కో-క్రియేటర్ డాక్టర్ వెంకట కె.గంజాం పాల్గొని ప్రసంగించారు.

## సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025

### మ్యాచ్ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సిపి సురేంద్రబాబు



**ఉప్పల్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న పదకొండవ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 టీ 20 మ్యాచ్ ల సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనాలు, కార్లకు విశాల ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతకు సంబంధించిన కేంద్రప్రభుత్వ స్వచ్ఛభారత్ పథకం ను ప్రమోట్ చేస్తూ ఏర్పాటు చేసిన హెూర్డింగ్ మీద సీపీ సంతకం చేశారు.

## రెండు లక్షల లంచంతో ...
## ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



**గద్వాల జిల్లా ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలంలో ఏసీబీకి చిక్కిన పుల్లూరు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి. పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ తో డీపీవో శ్యామ్ సుందర్ సూచనమేరకు రూ.రెండు లక్షల రూపాయలు తీసుకుంటుండగా తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ.. డీపీవో కార్యాలయంలో సోదాలు చేస్తున్న అధికారులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళా న్యాయమూర్తిపై దాడి

- న్యాయాన్ని పరిరక్షించే వాళ్లపై దాడులకు ప్రభుత్వానిదే బాధ్యత
- కరీంనగర్ జిల్లా న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన
- కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదులు న్యాయమూర్తులపై దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగా రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తిపై గురువారం కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమాజానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం




తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సేనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి కేంద్రంగా...
# రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

- నంద్యాల జిల్లా రైల్వే సమస్యలు పరిష్కరించండి
- కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందించిన ఎంపీ శబరి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న కొత్త రైల్వే జోన్ లో రాయలసీమ రైల్వే ప్రాంతాలు బైఫర్ గేషన్ చేసి, తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, నంద్యాల జిల్లాలోని రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావున ప్రాంతీయ అసమానతలు రాబోయే కాలంలో జరిగే అవకాశం వుందని, ముందుగా అన్యాయం, నష్టం జరిగే అవకాశం రాయలసీమ వాసులకు వుందని కావున రాయలసీమ ప్రాంతం పరిధిలో వున్న రైల్వే స్టేషన్ లు రాయలసీమలో హెడ్ క్వార్టర్ పరిదిలో వుండవలసిన అవసరం ఎంతైనా వుందని, తిరుపతి కేంద్రంగా కొత్తగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు.
కర్నూలు రైల్వే స్టేషన్ రాయలసీమ లోని ప్రాంతం, ఇక్కడ వున్న రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రం హైదరబాద్ డివిజన్ పరిదిలో వుందని, ఈ కర్నూలు రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల రైల్వే స్టేషన్ రాయలసీమలోని ఒక ముఖ్య ప్రాంతమని, నంద్యాల రైల్వే స్టేషన్ కోస్తాంధ్ర గుంటూరు డివిజన్ పరిధిలో వుందని, ఈ నంద్యాల రైల్వే స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ లో కలపాలని కోరారు. తిరుపతి, కడప రైల్వే స్టేషన్లు గుంతకల్లు డివిజన్ లో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వివరించి ఈ మూడు రైల్వే స్టేషన్ లను కలిపి కొత్త డివిజన్ తిరుపతి కేంద్రంగా రాయలసీమ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి కొత్తగా ఏర్పాటు కాబోయే విశాఖపట్నం రైల్వే జోన్‌లో కలిపి రాయలసీమ ప్రాంత వాసుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. అలాగే విశాఖపట్నం - తిరుపతి ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను నంద్యాల వరకు పొడిగించాలని, (ట్రైన్ నెంబరు 17477/17488) ప్రస్తుత రూట్ విశాఖపట్టణం - విజయవాడ - తిరుపతి - కడప వరకు నడుస్తున్న ఈ రైలును గుంతకల్లు వరకు నడిపేందుకు ఇటీవల రైల్వే అధికారులు ప్రతిపాదనలు చేశారని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప, నంద్యాల మీదుగా ఈ రైలు గుంతకల్లు వరకు నడపాలని, దీంతో నంద్యాల నుంచి తిరుపతికి కనెక్టివిటీ పెరిగి రైలు ప్రయాణికులకు మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కి ఎంపీ శబరి వివరించారు.

## పీర్జాదిగూడలో... అనుమతులు లేకుండా
# ఆసుపత్రి కమాన్ నిర్మాణం

- అనుమతులు లేనప్పుడు చర్యలకు వెనుకడుగులెందుకు
- రెండు నోటీసులు ఇచ్చాం ఇంకా సమయం ఉంది
- అయితే ఆసుపత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు
- పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్

**మేడిపల్లి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మీరాకిల్ హాస్పిటల్ కమాన్ పై కమిషనర్ త్రిలేశ్వర్ రావు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. పీర్జాదిగూడలో మీరాకిల్ హాస్పిటల్‌కు సంబందించిన కమాన్ నిర్మాణానికి ఏవిధమైన అనుమతులు లేవని స్వయాన కమిషనర్ త్రిలేశ్వర్ రావు నే తెలిపారు. కానీ కమిషనర్, సంబంధిత అధికారులు యాజమాన్యం పై చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. ఇదే అదునుగా కార్పొరేషన్ లలో ఎవరికి వారు అనుమతులు లేకుండా వారి వారి కాలనీలలో కమాన్ లు నిర్మించుకుంటారని ప్రజలు అంటున్నారు. నోటీసులతో కాలయాపన చేయడం అధికారుల నిర్లక్ష్యం అని




అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా కమాన్ నిర్మాణం చేపట్టిన మీరాకిల్ హాస్పిటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకుని కమాన్ ని తొలగించాలని ప్రజలు కోరారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ వివరణ..**

ఇప్పిటికి రెండు నోటీసులు ఇచ్చాము, రెండవ నోటీసు ఈ మధ్యనే ఇచ్చాము. వారికి ఇంకా సమయం ఉంది, ఇప్పటికి యాజమాన్యం స్పందించలేదు. వారి స్పందన బట్టి చర్యలు తీసుకుంటామన్నారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో ఈనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తిలో నిర్వహించే శివపార్వతుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండని ఆహ్వాన పత్రిక అందజేశారు.

- శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):




మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి శుక్రవారం ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేయడం జరిగింది.

- మేడ్చల్ ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్):

## మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి

### నివాళులర్పించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ ఎంపీ విహెచ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14(నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీ, ట్రస్ట్ చైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం వద్ద, సంజీవయ్య పార్క్ లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు లు పాల్గొని దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ దివంగత దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా, ఎఐసిసి అధ్యక్షుడిగా చిన్నవయసులోనే మహెూన్నత పదవులను అలంకరించారని పేర్కొన్నారు. విహెచ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా చేసిన దామోదరం సంజీవయ్యకు ఆయన చనిపోయిన నాటికి సొంత ఇల్లు కూడా లేదని, ఇలాంటి నాయకులు చరిత్రలో నిలిచి పోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్,లక్పతి యాదగిరి గౌడ్, నాయకులు గడ్డం శ్రీధర్, రామ్మోహన్,కోటం అనిల్,రావుల సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ల... పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగింపు

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



**ఖమ్మం, ఫిబ్రవరి 14(నిఘా న్యూస్):** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)పాలకవర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాలపరిమితి, 9 డీసీసీబీ చైర్మన్ల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఫిబ్రవరి 15 నాటికి గడువు ముగుస్తుంది.ఈ నేపథ్యంలో సహకార సంఘాల పాలకవర్గ గడువును పొడిగించింది.రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘం చైర్మన్ పదవి కాలాన్ని ఆరు నెలలు పొడిగింపు నిర్ణయంతో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## యంగ్ ఇండియా...
# రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై నిర్ణయం

### విద్యాశాఖకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14(నిఘా న్యూస్):** యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముగిసిన స్పష్టం చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com